# శ్రావణ పౌర్ణమి నోము

పూర్వకాలములో ఒక ఊరిలో ఒక సంపన్న గృహస్థుడు ఉండేవాడు, అతనికి ఒక్కగానొక్క కుమారుడు దేశ దేశాలు తిరిగి రూపవతి, గుణవతి అయిన అయిన కన్యను అన్వేషించి ఆమెతో తన కుమానునకిచ్చి వివాహం చేసాడు. కాని అతడు తన భార్యను సరిగా చూసుకునేవాడు కాదు, ఆమెమీద కనీసము ప్రేమానురాగాములు చూపేవాడు కాదు. అందుకా వనితా ఎనగానో కుమిలో పోయేది. తన అత్తమామలతో మొరపెట్టు కోనేది గృహస్థ ధర్మముల గురించి తమ కుమారుడికి ఎంతగానో చెప్పినను అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. అందుకు ఆ తల్లి దండ్రులు ఎంతగానో బాధపడుతూ ఈ సమస్యకు పరిష్కారము ఏమిటా అని వారు ఆలోచించ సాగారు, కాని వారికి ఏమి తోచలేదు.

కాలం గడచి పోతున్నది. ఒకానొక శుభ దినాన వారి ఇంటికి ఒక జ్ఞాన సంపన్నుడైన మహాయోగి రావడం జరిగినది. ఆయనకు తమ కుమారుని ప్రవర్తనను విన్నవించారు. ఏదైనా మార్గం ఉపదేశించమని వేడుకొన్నారు. అందుకా యోగీశ్వరుడు ఆలోచించి మీ కోడలు చేత శ్రావణ పౌర్ణమి నోము నోయించండి ఆ వ్రత ప్రభావము వలన ఆమె కాపురం కుదుట పడుతుందని చెప్పాడు. ఆ కోడలిచేత శ్రావణ పౌర్ణమి నోము నోయించారు. వ్రత ఫలితముగా ఆమె భర్త అనురాగాన్ని పొంది సుఖించింది.

విధానము: శ్రావణ పౌర్ణమి రోజున ఉదయాన్నే నదీ స్నానము చేసి గణపతిని ఆరాధించి, గృహములో ఒక మండపము ఏర్పరుచుకొని దానియందు పార్వతి పరమేశ్వరులను ప్రతిష్టించుకొని దీపారాధన చేసి తమ గోత్ర నామములు చెప్పకొని యదా శక్తిగా పార్వతి పరమేశ్వరులకు షోడశోపచార పూజలు జరిపి ధూప దీప నైవేద్యాలు చమర్పించి పూజించాలి.

sakalapoojalu